## ఓపెన్ జిమ్ పరికరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
వైదేహి నగర్ నార్త్ కాలనీలోని రోడ్ నెంబర్ 12 పార్కులో, తెలంగాణ ప్రభుత్వం జిహెచ్ఎంసి నిధులతో మంజూరు చేయించి ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ పరికరాలను, వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద రెడ్డి,వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు కార్యదర్శి రాజేందర్ రెడ్డి లక్ష్మనారాయణ వెంకట నరసింహారెడ్డి మూర్తి వెంకటేష్ గౌడ్ చక్రధర్ మరియు వైదేహి నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి వెంకయ్య, సభ్యులు ప్రకాష్ బాబు,వేణుగోపాల్, కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉస్మానియా యూనివర్సిటీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగానికి మరో డాక్టరేట్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఉస్మానియా యూనివర్సిటీ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో కొత్త సతీష్ డాక్టరేట్ సాధించారు. సీనియర్ ప్రొఫెసర్ పప్పుల లక్ష్మనారాయణ, సీనియర్ ప్రొఫెసర్_. శ్యామల పర్యవేక్షణలో ఆప్టిమైజేషన్ ఆఫ్ పారామీటర్స్ అండ్ రియల్ టైమ్ టెంపరేచర్ కంట్రోల్ ఆఫ్ 3డి ప్రింటెడ్ ఏ ఎల్ఎస్ ఐ10Mg అలయ్ స్పెసిమెన్స్ యూజింగ్ అర్డూనో సెన్సార్ ఇంటిగ్రేషను అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి సతీష్ సమర్పించిన పరిశోధన గ్రంథన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు పీహెచ్డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సతీష్ షాద్ నగర్ పట్టణంలో, రంగరెడ్డి జిల్లా లో వ్యాపార వేత్త కొత్త రమేష్,కొత్త సంధ్య రాణి దంపతుల మొదటి కుమారుడు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## కుక్కలకు తిండి లేక చనిపోతున్నాయి



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** అంబర్ పేట కుక్కల షెల్టల్లో సరిగా తిండి లేక కుక్కలు చనిపోతున్నాయని ఆసరా ఎన్జీవో ఫౌండర్ గౌరీ వందన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజుల నుండి వాటికి ఆహారం షెల్టర్లో సరిగ్గా పెట్టక పోవడంతో నీరసించి చనిపోతున్నాయని తెలిపారు. ప్రతిరోజు దాదాపు 10 కుక్కలకు పైగా చనిపోతున్నాయని స్పష్టం చేశారు. తాము కుక్కల్ని చూడటానికి వెళ్తే చూపించకుండా అధికారులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. పైగా తమపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు అధికారులు బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. గత రెండు నెలలుగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇదే తంతుగా జరుగుతుందన్నారు. ఏబీసీ సెంటర్లో కుక్కలకు కేవలం పసుపు కలిపి అన్నం పెడుతున్నారని అవి ఆహారంగా తీసుకోలేకపోతున్నాయని వెల్లడించారు. కుక్కల సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి కుక్కల బాధను చూడలేక తిండి లేక,కుక్కలు పడుతున్న బాధలను తట్టుకోలేక తమకు వీడియోలు పంపించ దంతో అతన్ని విధులనుండి తొలగించారన్నారు. ఈ ఘటనపై విచారణకు అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తక్షణం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన వెల్లివిరియాలి

### కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ

### లక్ష్మదేవి పల్లిలో హనుమాన్ దేవాలయ ముఖద్వార నిర్మాణానికి కృషి



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** దాతృత్వం మంచి మనసుతో వ్యవహరించడం వంటి గుణాల కలయిక,ఇది ధర్మంగా,గొప్ప సేవా గుణంగా పరిగణించబడుతుందనీ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక సేవ గుణంతో ముందుకు రావాలని కాంగ్రెస్ యువ నాయకుడు ప్రముఖ సామాజికవేత్త కేకే కృష్ణ పిలుపునిచ్చారు. షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలంలోని లక్ష్మదేవి పల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఆలయం వద్ద ముఖద్వారా నిర్మాణం కోసం కేకే కృష్ణ ముందుకు రావడంతో గ్రామస్తులు పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ముఖద్వారం నిర్మాణం కోసం ఆయన తనవంతు ఆర్థిక విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేకే కృష్ణ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరీయాలని ఆకాంక్షంచారు. ఆధ్యాత్మిక చింతనతోనే గ్రామాల్లో మంచి వాతావరణం ఏర్పడుతుందని మార్పు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఆధ్యాత్మికంగా ఏర్పాటు చేస్తున్నాడు అభినందనీయమని గ్రామస్తులను అభినందించారు. తన వంతు సహకారాన్ని అందించేందుకు తాను ముందుకు వస్తున్నానని అలాగే ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. గుడి చెర్మెన్ ప్రశాంత్,మాజీ సర్పంచ్ నర్సింలు,ఉప సర్పంచ్ రాజేష్,సర్పంచ్ అనూష దామోదర్, బాలరాజ్ పసుపుల నర్సింలు,గోపాల్ ,శ్రీను రాములు,నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీకృష్ణ పారిజాతం కూచిపూడి రూపక ప్రదర్శన



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** శ్రీకృష్ణ పారిజాతం ఒక దివ్య కూచిపూడి నృత్య రూపకమని భారత్ వరల్డ్ రికార్డ్ వ్యవస్థాపకుడు రమణారావు అన్నారు. స్పందన నృత్య కేళి స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో భాగ్యనగరం లో దశావశాంతల నృత్య కేళి పేరిట రూపక ప్రదర్శన డాక్టర్ నమాని రవికుమార్ నిర్వహణలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమణ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణుడి లీలా వినోదాల సమాహారమే శ్రీకృష్ణ పారిజాతం అని ఇంద్రుడు బహుకరించిన పారిజాత పుష్పం చుట్టూ తిరిగే కథ అని వివరించారు. భారతీయ శాస్త్రీయ నృత్య వైభవాన్ని, శ్రీకృష్ణుని దివ్య గాథను చాటిచెప్పే ప్రయత్నాన్ని అభినందించారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపక ప్రదర్శన ఆకట్టుకుంది. డాక్టర్ నామిని రవికుమార్,స్పందన నృత్యకేళి, మనస్పందన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీ కృష్ణుని లీలా గాథలు ఎంతో అద్భుతంగా చూపించారు. ఈ కార్యక్రమంలో గురువులు శ్రీకాంత్ గౌడ్,జక్క కృష్ణ,డాక్టర్ మీనాక్ష,మోహన కృష్ణ, అడ్ల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులందరికి అక్రిడియేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకాలు వర్తింపజేయాలి..

### తెలంగాణ జర్నలిస్టుల సంఘాల జేపీసీ కో కన్వీనర్ సత్యంగౌడ్ డిమాండ్..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
విధులు నిర్వహించే ప్రతి జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని సత్యం గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జర్నలిస్ట్ ల అందరికి సమానంగా అక్రిడిషన్ కార్డులు,ఆరోగ్య భీమా పథకాలు అమలు చేయాలని,అటు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగావుంటూ జీతాలులేని సేవలు చేస్తున్న గుర్తింపే లేదని,ప్రభుత్వం నుండి ఏ పథకాలు లేకపోగా ఇచ్చే అక్రిడిషన్ కార్డులు కూడా రెండు సం" రాలుగా జాప్యం చేయడం,తేదీలు వేసుకుంటూ పోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆనాడు తెలంగాణ సాధన ఉద్యమంలో జర్నలిస్ట్ ల పాత్ర మరువలేనిదని, ఒకవిదంగా జర్నలిస్ట్ ల ప్రోత్సహాశీతోనే తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి చేరి, తెలంగాణ సాదించగలిగామని గుర్తు చేశారు. తెలంగాణ సాగించుకొని ఇన్ని సంవత్సరాలయిన గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదేకోవలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా జర్నలిస్ట్ లను పూర్తిగా విస్మరించిదని ఆరోపించారు. ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షమశీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ సంఘాల కో కన్వీనర్ సత్యం గౌడ్ డిమాండ్ చేశారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**ప్రజావినికిడి,(అల్మాస్‌గూడ):**
మహేశ్వరం నియోజకవర్గంలోని అల్మాస్‌గూడ గ్రామంలో గల శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం సన్నిధిలో శ్రీ శ్రీ జ్యోతి స్వరూప అయ్యప్ప స్వామి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలోమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి గురుస్వామి బోయపల్లి శేఖర్ రెడ్డి స్వామితో కలిసి అయ్యప్ప స్వామి పల్లకి మోసారు స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, అయ్యప్ప గురుస్వాములు అలాగే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.





## కుడుపుడి సత్తిబాబు చేతుల మీదుగా శెట్టిబలిజ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పోరేషన్ చైర్మన్ కుడుపుడి సత్తిబాబు చేతుల మీదుగా హైదాబాద్ జంటనగరాల శెట్టి. బలిజ సంఘం (వైఏసిఎ) 2026 యూత్ ఫ్రాటెర్నల్, కల్చరల్ అసోసియేషన్ హైదాబాద్ జంటనగరాల శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ శెట్టి బలిజ సంఘం కార్పొరేషన్ చైర్మన్ కుడుపుడి సత్తిబాబు క్యాలెండర్ ఆవిష్కరించి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,తెలుగు రాష్ట్రాలలో శెట్టి బలిజ సోదరులు అందరూ ఐకమత్యంగా ఉండాలని ఏ సమస్య వచ్చినా అందరూ పోరాడాలని కోరారు. కార్యక్రమంలో దంపనబోయిన శ్రీనివాస్ ప్రెసిడెంట్,చెల్లుబోయిన ప్రసాద్ ప్రధాన కార్యదర్శి, పితాని శ్రీనివాస్ కార్యనిర్వహణ కార్యదర్శి,యాంద్ర లోకేశ్వర రావు(కల్చరల్ సెక్రటరి),కుడుపుడి శ్రీనివాసరావు (ఎగ్జి కూటివ్),పెచ్చిటి దేవేంద్రరావు, చింతపల్లి విడి ప్రసాద్, వాసంశెట్టి శ్రీనివాస్ (సహకార్యదర్శి), గుత్తుల మూర్తి, దొమ్మేటి శ్రీనివాస్, దొంగశ్రీనివాస్,గుబ్బల వెంకటరమణ,వేంద్ర చలపతారావు, గూడురి త్రినాథ్, మురళీకృష్ణ,మల్లుల శ్రీనివాస్,చిట్టూరి సుబ్రహ్మణం, విద్యాసాగర్,కడలి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల లో మాక్ పార్లమెంటు

## కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ

**ప్రజావినికిడి,(వాజేడు): జనవరి 7**
పేరూరు ఆశ్రమ పాఠశాల లో కాఫెడు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన “మాక్ పార్లమెంట్‌లో కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడంలో ఎంతో దోహదపడుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రధానాంశాలు విద్యార్థులు ప్రదర్శించిన విధి విధానాలు ఇక్కడ ఉన్నాయిలోకసభ నిర్వహణ అసలైన లోకసభలో చర్చలు ఎలా జరుగుతాయి,స్పీకర్ పాత్ర ఏమిటి అనే అంశాలను విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. కేంద్ర మంత్రుల ప్రసంగాలు విద్యార్థులు ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు అలాగే ప్రతిపక్ష నేతల పాత్రలు పోషించారు. దేశ సమస్యలపై మంత్రులు ఎలా సమాధానం ఇస్తారు,బిల్లులను ఎలా ప్రవేశపెడతారు అనే అంశాలను నేర్చుకున్నారు.
ప్రశ్నోత్తరాల సమయం సభ్యులు అడిగే ప్రశ్నలకు సంబంధిత మంత్రులు ఇచ్చే వివరణలు,సభా మర్యాదలు పాటించడం వంటి విధివిధానాలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు.




**ఈ కార్యక్రమం వల్ల ఉపయోగాలు**
నాయకత్వ లక్షణాలు: విద్యార్థుల్లో భయం పోయి,సభలో మాట్లాడే ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. రాజ్యాంగ అవగాహన దేశ పరిపాలన ఎలా సాగుతుంది చట్టాలు ఎలా తయారవుతాయి అనే విషయాలపై ప్రాథమిక అవగాహన కలుగుతుంది.
వాక్చాతుర్యం ఎదుటివారి వాదనను గౌరవిస్తూనే,తమ గళాన్ని ఎలా వినిపించాలో విద్యార్థులు నేర్చుకున్నారు. ఈ సమావేశాన్ని ముఖ్య అతిదిగా పేరూరు సర్పంచ్ గొడ్డె సరోజిని మాట్లాడుతూ, కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చైతన్యం నింపడం అభినందనీయం అన్నారు అలాగే పిల్లలు క్రమశిక్షణతో ఉండాలి మంచి చదువులు చదువుకొని ఉన్న స్థాయికి ఎదగాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థురాజు ఆదేశాల మేరకు పేరూరు ఆశ్రమ పాఠశాల లో పిల్లలు మాక్ పార్లమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. హక్కులు జీవితంలో ధైర్యంగా ఉండాలని ఇష్టంగా చదవాలని మంచి ఆలోచన కలిగి ఉండాలని చెప్పడం జరిగింది స్కూల్ ప్రధానోపాధ్యాయుడు బద్రి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో శరత్, ఉపాధ్యాయులు. కాపేడ్ సంస్థ కోఆర్డినేటరు గోంది హనుమంత్,కామేష్, యానిమేటర్స్ నరేష్, ఇందిర,ఉష, పద్మ,భాస్కర్,రమాదేవి,స్వరూప,సుజల, ప్రసాద్,పిల్లల తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..

## టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి.దేవేందర్..





**ప్రజావినికిడి,(శంషాబాద్):జనవరి 6**
,తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బి.దేవేందర్ అన్నారు. మంగళవారం. టిడబ్ల్యూజేఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గస్థాయి సమావేశం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామ పరిధిలో ఆ యూనియన్అధ్యక్షులు అలమనేటి గోపాల్ అధ్యక్షతన జరిగింది. గత మూడు నెలలుగా చేపట్టిన కార్యక్రమాలు నివేదికను కార్యదర్శి ఇ.బుచ్చన్న ప్రవేశ పెట్టారు. గత కార్యక్రమాలను సమీక్షంచి చర్చించిన తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కలాల్ సుదర్శన్ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ జర్నలిస్టులకు చేసింది ఏమీ లేదని తెలిపారు. గత ప్రభుత్వం లాగానే కొత్త ప్రభుత్వం కూడా జర్నలిస్టులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా జర్నలిస్టులకు కొత్త అక్రి డిటేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్ వేసి కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చారని వాటిని జర్నలిస్టులు నమ్మి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రావడానికి కృషి చేశారని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలు గాలికి వదిలేసారని విమర్శించారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలన్నారు. లేదంటే యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ. భానుమూర్తి,ఎం. శ్రీనివాస్,పి.నర్సింహ యాదవ్,పి. యాదగిరి,కోళ్ల యాదయ్య,ఆర్. జ్ఞానేశ్వర్,మద్దూరి శ్రీనివాస్,.సతీష్ బాబు,విజయ్, మంచర్ల రవీందర్, సుధీర్ కుమార్,కే. ప్రవీణ్ కుమార్, హరీశ్వర్ రెడ్డి,కిట్టు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మార్పు బాలకృష్ణమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

## పి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి - టిఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటికం రమేష్

**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జనవరి 06,**పిఆర్ పిఎఫ్ వ్యవస్థాపకులు మాజీ శాసనమండలి సభ్యులు మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి సందర్భంగా ఉపాధ్యాయులు ఘన నివాళులర్పించారు. హైదరాబాదులోని పాత నగరంలో శనివారం శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ లోకపు ప్రాతఃస్మరణీయులు, టీఆర్ టీఎఫ్ వ్యవస్థాపకుడు,మాజీ శాసనమండలి సభ్యులు దివంగత మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఉపాధ్యాయులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీఆర్ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షమానికి ఎంతగానో కృషి చేసిన మార్పు బాలకృష్ణమ్మ ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. మార్పు బాలకృష్ణమ్మ శాసనమండలి సభ్యులుగా శాసనమండలిలో సంఘాన్ని ఉద్యమ పోరాటాలలో సమన్వయం చేసిన విదానాన్ని,వారి ఉద్యమ చాతుర్యాన్ని వివరించారు. విద్యా వ్యవస్థ విద్యార్థులను భవిష్యత్తు దేశ పౌరులుగా తీర్చిదిద్దే విధంగా ఉండాలని కోరారు. టీఆర్ టీఎఫ్




హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీవాటి శ్రీనాథ్ మాట్లాడుతూ, బాలకృష్ణమ్మ భౌతికంగా లేనిలోటు ఉపాధ్యాయ ఉద్యమంలో నేటికీ తీర్చలేనిదిగానే మిగిలిందని, ఆయన నడిచిన,నడిపించిన తోవలోనే నేడు టీఆర్ టీఎఫ్ నాయకత్వం నడుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ టీఎఫ్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.విజయ భాస్కర్,కోశాధికారి మీనాకుమారి, బహదూర్ పురా మండలం అధ్యక్షుడు టి.జె.శ్రీధర్,శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజలి,ప్రాథమిక పాఠశాల హెచ్.ఎమ్ రామాదేవి, ఉపాధ్యాయులు ప్రమీల,నవనీత, నందిని,శశికళ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో డిగ్రీ విద్యార్థి అదృశ్యం



**ప్రజావినికిడి, (శంషాబాద్):**జనవరి 6,కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సంఘీగూడ గ్రామానికి చెందిన పసుపుల సింధు,తండ్రి బాలరాజ్,వయస్సు 18 శంషాబాద్ చైతన్య డిగ్రీ కళాశాలలో చదువుతున్నది. జనవరి 5 వ తేదీన సుమారు 08:15 గంటలకు కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుండి బయలుదేరింది. అదే రోజు సుమారు అందజ 11:00 గంటలకు చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పసుపుల సింధు తండ్రి బాలరాజ్ కి ఫోన్ చేసి సింధు కళాశాలకు హాజరు కాలేదని తెలుపగా వెంటనే,బాలరాజ్ తన కుమార్తె సింధు మొబైల్ నంబర్ కు ఫోన్ చేసి ఎక్కడ ఉందని అడగగా,ఆమె తాను శంషాబాద్‌లో కళాశాలకు వెళ్లే దారిలో ఉన్నానని చెప్పింది. తన కూతురు సాయంత్రం 6:00 దాటిన ఇంటికి తిరిగి రాలేదు,తన కూతురు కోసం చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో బందువుల వద్ద కనుక్కొనగా ఎక్కడ కూడ తన కూతురు ఆచూకీ లభించలేదు. బాలరాజ్ కుమార్తె వివరాలు:పసుపుల సింధు ఎత్తు: 5’.2”కలర్:తెలుపు, భాషలు:తెలుగు అరియు ఇంగ్లీష్ భాషలు మాట్లాడగలదు. దుస్తులు:లైట్ బ్ల్యూ కలర్ కుర్తా,వైట్ కలర్ ఫ్యాంట్ ధరించినది. ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ం

# తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవు..

## ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలి..

### శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్..



**ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):జనవరి 06,**తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందని ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆర్.జి ఐ ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ జనవరి 6 2026న ట్రాఫిక్ నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుందాం తెలిపారు మొత్తం 25 కేసులు పరిష్కరించబడ్డాయని వీరి జరిమానా 58000..కేసుల వివరాలు మద్యం సేవించి వాహనాడిపిన ముగ్గురు వ్యక్తులపై న్యాయమూర్తి యశోభ రాజేంద్రనగర్ 10 స్పెషల్ కోర్టు ముందు హాజరు పరచగా వారికి జైలు శిక్ష జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. క్రాంతి కుమార్ అనే వ్యక్తి రెండు రోజులు కారాగార శిక్ష, రెండువేల జరిమానా విధించడం జరిగిందని, రాజు అనే వ్యక్తికి మూడు రోజుల సాధారణ కారాగార శిక్ష 2500 జరిమానా విధించడం జరిగిందని, గంగ బాబు అనే వ్యక్తికి ఒకరోజు సాధారణ కారాగార శిక్ష 25వేల జరిమానా,మహేష్ అనే వ్యక్తికి ఒకరోజు సామాజిక సేవ 2,500 జరిమాన,ఇలా 16 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ కింద జరిమానా మొత్తం 41000 విధించబడిందని తెలిపారు. 0.5 డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా డిఎల్ నమోదు చేయబడ్డాయని జరిమానా మొత్తం 7500 విధించబడిందని తెలిపారు. ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రహదారి భద్రత నిర్ధారించడానికి, ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేయడానికి కట్టుబడి ఉందన్నారు. పౌరులందరూ జరిమానాల నివారించడానికి వారి భద్రత నిర్ధారించడానికి ట్రాఫిక్ నియమాలను పాటించాలని ప్రమోద్ కుమార్ తెలిపారు.